ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72137
Office: Three Lines—72124

Regd. No. H/SD-6: ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ. 12 నెలలకు	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	8.80
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
స్ట్రానల్స్, క్యాబినెట్		88.00
కంట్రాక్టు 120 స్ట్రానల్స్ 12 నెలలకు		27.50

(సరకార్డు 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74808
SUGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138, రాష్ట్రపతిరోడు, సికింద్రాబాదు-3

117167

సంపుటి : 14 సంచిక 253 • సికిందరాబాద్ 20—6—1974 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

ఎరువుల కొరత ఉన్నప్పటికీ వ్యవసాయ ఉత్పత్తి విస్తారంగా పెంచడానికి కృషి

ఆధునిక పద్ధతులు వినియోగించాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర మంత్రి సలహా

న్యూఢిల్లీ, జూన్ 19 (పి.టి.ఐ)

వర్తమాన సంవత్సరంలో అన్ని రాష్ట్రాలూ అత్యధిక స్థాయిలో వ్యవసాయోత్పత్తులను సాధించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ నేడు సూచించారు

ఎరువుల కొరత ఉన్నప్పటికీ అధికోత్పత్తి అసాధ్యంకాదనీ, నీటి పారుదల సౌకర్యాల సక్రమ వినియోగం అనుసరిస్తే వ్యవసాయ విధానాలు అమలుద్వారా ఇది సాధ్యమేననీ ఆయన అన్నారు.

వర్తమాన సంవత్సరంలో వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి అవసరమైన విధానాలను అమలు పరచడంలో ఎప్పుడే ఆటంకాలను తొలగించి, ఎదురయ్యే ఇతర సమస్యలను పరిష్కరించడానికై శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ వివిధరాష్ట్రాల ప్రతినిధులతో విస్తృత చర్చలు జరిపే కార్యక్రమాన్ని నేడు ప్రారంభించారు.

పణాళికాసంఘం, కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి, పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ పేరు ఈ సందర్భంగా ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల ప్రతినిధులతో చర్చలు జరిపారు.

జమ్ము-కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కిర్లాంక రాష్ట్రాల ప్రతినిధులతో ఆయన రేపు చర్చలు జరుపుతారు.

భుట్టో హత్యకు కుట్ర చెసినట్లు ఆరోపణ

ఇస్లామాబాద్, జూన్ 19 (రాయిటర్)

లాహోర్‌లో గత ఏప్రిలలో ఇస్లామిక్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరిగిన సందర్భంలో తనను హత్యచేయడానికి అఫ్ఘనిస్తాన్‌లో పేరుమోసిన హంతకుణ్ణి కొందరు వ్యక్తులు నియోగించారని పాకిస్తాన్ ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో నేడు రాత్రి చెప్పారు

నేడు పాకిస్తాన్ పార్లమెంటులో ఉద్రిక్త వాతావరణంలో జరిగిన చర్చలో ప్రసంగిస్తూ భుట్టో పై ప్రకటన చేశారు.

ప్రతిపక్ష నాయకుడు ఖాన్ అబ్దుల్ వలీ ఖాన్ చర్చలో పాల్గొని ప్రసంగిస్తూ తనను హత్యచేయడానికి ప్రభుత్వం నాలుగుసార్లు ప్రయత్నించిందని ఆరోపించడంపై ఆగ్రహము చెందిన భుట్టో పై ప్రకటన చేశారు.

పరిశుభ్రత పాటించని హోటళ్ల మూసివేత

మునిసిపల్ కార్పొరేషన్ చర్య

హైదరాబాద్, జూన్ 19

కలరా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాలలో అపరిశుభ్రంగా ఉన్న హోటళ్లను రెస్టోరెంటును మూసి వేయించవలసిందిగా మునిసిపల్ కార్పొరేషన్ ఉత్తర్వులు జారీచేసింది.

పరిశుభ్రత పాటించని హోటళ్లపైన తీసుకోవలసిన చర్యలు తీసుకొనగలమని మునిసిపల్ అధికారులు ప్రకటించారు.

వనరుల సేకరణపై రాష్ట్రాలు, కేంద్రంమధ్య చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 19 పి.టి.ఐ

అదనపువనరుల సమీకరణకు మార్గాలు అన్వేషణకై రాష్ట్రముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వం మధ్యఉన్నత స్థాయి సమావేశాలు నేడిక్కడ ప్రారంభమైనాయి.

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి.చవాన్ ప్రణాళికా మంత్రి శ్రీ డి.పి. ధార్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేతీ మధ్య నేడిక్కడ చర్చలు జరిగాయి

నీటి వనరులు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలను వినియోగించుకోవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ సేతీ శ్రీ చవాన్‌కు వివరించినట్లు తెలుస్తున్నది. శ్రీ సేతీ సూచనమేరకు మధ్యప్రదేశ్‌లోని భారీ జలవిద్యుత్ పథకాల సందర్భనకై నిపుణుల బృందాన్ని పంపించడానికై శ్రీ చవాన్ అంగీకరించారు.

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్ ఎన్. ముఖర్జీ కూడా చర్చలలో పాల్గొన్నారు

భూగర్భ ఉష్ణ శిలల నుండి అపారశక్తి

న్యూఢిల్లీ, జూన్ 19 (పి.టి.ఐ)

అణుశక్తి సంబంధమైన ప్రేలుడు సాధనాల సహాయంతో భూగర్భంలోని రాళ్లను బద్దలుకొట్టి, వాటిల్లో నిక్షిప్తమైన అనంత ఉష్ణశక్తి వినియోగంలోకి తీసుకురావాలని అమెరికాలో శాస్త్రజ్ఞులు కృషిచేస్తున్నారు.

నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ఇచ్చిన 28 లక్షల డాలర్ల గ్రాంటుతో, గనులు ఉన్న మాంటనే అనేచోట భూగర్భ ఉష్ణశక్తి వినియోగాన్ని గురించి బాట్టెల్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రజ్ఞుల పరిశోధనలు జరుపుతున్నారు.

నేల అడుగున అత్యుష్ణమైన నిర్జల శిలాఖండాలు ఉన్నాయి. ఈశిలాఖండాలలోకి రంధ్రాలు త్రవ్వి, వాటిలోనీటిని పంపింపజేయడం ద్వారా ఉష్ణశక్తిని వినియోగించుకొనవచ్చునని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. శిలాఖండాలలోకి పంపిన నీరు, అక్కడి ఉష్ణశక్తి వల్ల ఆవిరిగా మారి మరో రంధ్రం ద్వారా పైకి వస్తుంది ఇలా వచ్చే ఆవిరితో టర్బైన్లు నడిపి, విద్యుచ్ఛక్తి ఉత్పాదన చేయవచ్చు.

అణుశక్తి సంబంధమైన ప్రేలుడు సాధనాన్ని వినియోగించి, భూగర్భ ఉష్ణ శిలాఖండాన్ని కావలసినరీతిలో పగలగొట్టగలిగితే లోపలకుపోయిన నీరు ఆవిరిగామారి నేలమీదకు వస్తుంది.

ప్రేలుడువల్ల రాతిలోపగుళ్లు, రంధ్రాలు పొరలు ఏర్పడతాయి. ఆ విధంగా నీరు లోపలకు పోవడానికి మార్గం ఏర్పడుతుంది'

అణుశక్తి సాధనాలతో ఈ విధమైన ప్రేలుడు నిర్వహించడం సాధ్యమేనని శాస్త్రజ్ఞులుభావిస్తున్నట్టు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ప్రకటించింది.

అమెరికా ప్రస్తుతం నిర్వహిస్తున్న పాలెకు ప్రాంతంలో రెండుసెలిమిటర్ అడుగున ఉష్ణశిలలు ఉన్నాయి. వాటి ఉష్ణోగ్రత సుమారు 427 సెంటిగ్రేడ్ డిగ్రీలు (వంద సెంటిగ్రేడ్ డిగ్రీలకే నీరు ఆవిరిగా మారుతుంది.)

ఒక మనుష్య శిలోమీటర్ ఉష్ణశిలా రెండు వందల కోట రూపాయల విలువైన శక్తిని ఇవ్వగలగుతుంది

మనదేశంలో బాలా బోట్ల ఒక్కొక్క శిలోమీటరు కిందికి వెడుతున్న కొలదీ 60 సెంటిగ్రేడ్ డిగ్రీలవంతున ఉష్ణోష్ణత పెరుగుతుంటుందని ఢిల్లీ విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్రవేత్త ఒకరు చెప్పారు.

సినిమా టిక్కెట్లపై సెస్సు ద్వారా సాలీనా 10 కోట్లు

కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి గుజ్రాల్ ఆశాభావం

మద్రాసు, జూన్ 19 (పి.టి.ఐ)

'ఫిల్మ్‌వండ్' ఏర్పాటుకు సినిమాటిక్కెట్లపై విధించదలచిన సెస్సుద్వారా సాలీనా 8 కోట్లనుండి 10 కోట్ల రూపాయలవరకు లభించగలదని భావిస్తున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖమంత్రి గుజ్రాల్ నేడు ఇక్కడ చెప్పారు.

చలనచిత్ర పరిశ్రమకు తోడ్పడే ఆ సెస్సు విధింపు మార్గాన్ని రూపొందించడంలో సహకరించవలసిందని 'సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్‌కామర్స్' సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన విజ్ఞప్తి చేసారు. ఆ నిధి వినియోగం విషయంలో ప్రభుత్వంపైఆధారాలు పెట్టుకొనేఅవసరం లేదు చలనచిత్ర పరిశ్రమ వారితో సంప్రదించి ఏర్పాటు చేయతలచిన ఫిల్మ్ కౌన్సిల్' ఆ వినియోగ విధానాన్ని నిర్ణయిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

మరింత అధిక సంఖ్యలో థియేటర్ నిర్మాణానికి నిధులు లభింపజేయాలనే మంత్రి అభ్యర్థనను సూచనతో ఆయన ఏకీభవించారు. దానికి రాష్ట్ర ప్రభుత్వాలు 'కార్పొరేషన్లను ఏర్పాటుచేసే ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

జబల్‌పూర్‌లో గోవిందదాస్ అంత్యక్రియలు

జబల్‌పూర్, జూన్ 19 (పి.టి.ఐ)

బొంబాయిలో నిన్న దివంగతులైన విఖ్యాత పార్లమెంటేరియన్ సేఠ్‌గోవిందదాస్ భౌతికకాయానికి నేడిక్కడ అంత్యక్రియలు జరిగాయి. ఆయన కుమారుడు మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉపమంత్రి మన్‌మోహన్‌దాస్ అంత్యక్రియలు జరిపారు.

తొలుత ఆయన నియోజకవర్గంలోభాగమైన జబల్‌పూర్ నగరంలో భౌతికకాయాన్ని ఊరేగింపుగా తీసుకొనివెళ్లారు రాష్ట్రప్రభుత్వం పురపాలకసంఘం, కార్యాలయాలు, జబల్‌పూర్ విశ్వవిద్యాలయం మార్కెట్టు వర్తకవాణిజ్య సంస్థలు సేఠ్ గోవిందదాస్‌పట్ల గౌరవసూచకంగా నేడు మూసివేశారు ప్రభుత్వ కార్యాలయాలు జబల్‌పూర్ కార్పొరేషన్ భవనంపై జాతీయ పతాకాన్ని అవనతం చేశారు

బొంబాయినుండి సేఠ్ గోవిందదాస్ భౌతికకాయాన్ని నిన్న విమానంలోభోపాలుకు తీసుకొని వెళారు నేడు రైలులో భోపాల్‌నుండి జబల్‌పూర్ తీసుకొని వచ్చారు. రాష్ట్రమంత్రులు మేయరు అధికార అనధికార ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు

భారత, బంగ్లాదేశ్‌ల మధ్య దృఢతర సంబంధాలు పెంపొందాలని ఆకాంక్ష

రాష్ట్రపతి గిరి పర్యటన ముగింపు సందర్భంగా సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 19 (పి.టి.ఐ)

భారత- బంగ్లాదేశ్‌ల మధ్య ఒకే రీతి ఆదర్శాలు మూలాధారాలుగా సన్నిహిత స్నేహ సంబంధాలు, సమానసర్వసత్తాక ప్రతిపత్తి, పరస్పర ఆదరాభిమానాలు మరింతపటిష్ఠం కాగలవనే దృఢవిశ్వాసాన్ని భారత, బంగ్లాదేశ్‌ల అధ్యక్షులు నేడు విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

రాష్ట్రపతి వి.వి.గిరి బంగ్లాదేశ్‌లో ఐదు రోజుల పర్యటనానంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఉభయదేశాల అధ్యక్షుల పరస్పర చర్చల సందర్భంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మదుల్లా ఒక ప్రకటన చేస్తూ బంగ్లాదేశ్ విముక్తి కిపోరాటకాలంలోనూ విముక్తి అనంతర కాలంలో బంగ్లాదేశ్ జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు భారత ప్రభుత్వమూ భారత ప్రజలు అందజేసిన విశిష్ట సహకారానికి అభినందనలు తెలియజేశారు

బంగ్లాదేశ్ ప్రభుత్వము బంగ్లాదేశ్ మరియు భారత ప్రభుత్వాలు, భారత ప్రజలపట్ల సౌహార్దభావాన్ని వ్యక్తం చేసున్నారనీ, భారతదేశం సైద్ధాంతిక, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలోనూ ప్రజాస్వామ్య ఆదర్శాలకు అనుగుణంగాసాంఘిక ఆర్థిక న్యాయాన్ని సాధించడంలోనూ దేసున్న విశిష్ట కృషికి బంగ్లాదేశ్ ప్రభుత్వము ప్రజలు ఎంతగానో హర్షిస్తున్నారనీ బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మదుల్లా సంయుక్త ప్రకటనలోతెలియజేశారు

రాష్ట్రపతి వి.వి.గిరి తన వైపునుండి భారత ప్రభుత్వము, ప్రజలు బంగ్లాదేశ్ ప్రభుత్వము, ప్రజలపట చూపుతున్న స్నేహభావాన్నీ, ఆదరణను బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మదుల్లాకు, ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్‌కు తెలియజేశారు.

బంగ్లాదేశ్ ప్రజలు తమ దేశ స్వాతంత్ర్యానికై వీరోచితంగా జరిపిన పోరాటంలో చేసిన త్యాగాలకు అభినందనలు తెలియజేస్తూ బంగ్లాదేశ్‌లో ఆర్థిక సామాజిక ప్రగతికై ప్రభుత్వమూ, ప్రజలు బహుముఖంగా కృషిచేయడాన్ని ప్రశంసించారు

భారతదేశం సందర్శించవలసిందిగా రాష్ట్రపతి వి.వి.గిరి బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మదుల్లాకు ఆహ్వానం అందజేయగా ఆయన అందుకు సమ్మతించారు

వి. వి. గిరి ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ, జూన్ 19 (పి.టి.ఐ)

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి బంగ్లాదేశ్‌లో పర్యటనముగిసి నేడిక్కడికి తిరిగి వచ్చారు.

ఉపరాష్ట్రపతి శ్రీ పాఠక్, ప్రధాని ఇందిరా గాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రభృతులు విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగత మిచ్చారు.

ఈ పర్యటన సందర్భంగా తమపట్ల చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞత తెలుపుతూ విమానంనుండి శ్రీ వి.వి.గిరి బంగ్లాదేశ్ అధ్యక్షునికి సందేశమిచ్చారు.

బంగ్లాదేశ్‌లో గడపిన రోజులు మధుర స్మృతులతో తాము తిరిగి వెడుతున్నామని ఉభయ దేశాలమధ్య సౌభ్రాతృత్వ సంబంధాలు పరస్పర ప్రయోజనం చేకూర్చుతూ నానాటికి పటిష్ఠం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

పేరుబొట్టపాలెం కాలువ స్థలం తనిఖీకి కమిషనర్ నియామకం

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, జూన్ 19

పేరుబొట్టపాలెం లోతు కాలువ త్రవ్వకం సలాన్ని తనిఖీచేసి, పది రోజులలో నివేదిక సమర్పించడానికిగాను న్యాయమూర్తి శ్రీ అలాడి కుప్పుస్వామి నేడు ఒక కమిషనర్‌ను నియమించారు.

పనుతం సెలవులోఉన్న ప్రాజెక్టుల విభాగం చీఫ్ ఇంజనీర్ శ్రీ డి సత్యనారాయణను కమిషనర్‌గా నియమిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేసారు.

సలాన్ని తనిఖీచేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ ఒక పిటిషన్ ద్వారా విజ్ఞప్తి చేసారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీపి వి.నరసింహారావు సాక్ష్యం ఇవ్వడానికి అనుమతికోరే పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీకుప్పుస్వామి ఆమోదించారు

నాగార్జునసాగర్ కాలువల పూర్వ చీఫ్ ఇంజనీర్ కుటుంబంపక్షాన వాదిస్తున్న న్యాయవాది శ్రీఆర్. భాస్కరరావు పిటిషన్‌ను పురస్కరించుకొని న్యాయమూర్తి పైవిధంగా అనుమతి ఇచ్చారు.

శ్రీ పి. వి నరసింహారావు ఎల్లుండి సాక్ష్యం ఇవ్వవలసిఉంది.

బ్రహ్మపుత్ర నదికి వరదలు

గౌహతి, జూన్ 19 (పి.టి.ఐ)

గత రెండు రోజులుగా కుండపోతగా వర్షం కురిసినందువల్ల దిబ్రూగఢ్ వద్ద బ్రహ్మపుత్ర నదిలో నీటి మట్టం ప్రమాద సూచిని దాటి పాయింట్ 60 అడుగులకు పెరిగింది.

ప్రపంచబ్యాంకు గ్రూపునుండి మరి 10కోట్లడాలర్ల సహాయం

న్యూఢిల్లీ, జూన్ 19 (పి.టి.ఐ)

మనదేశానికి కొత్తగా 10 కోట్ల 20 లక్షల డాలర్ల మేర ఋణసహాయం అందజేయడానికి ప్రపంచబ్యాంకు గ్రూపుఅనుమతించింది. దానిలో ప్రభుత్వరంగంలోని ఎరువుల ఫ్యాక్టరీలకు సుమారు వరుసపై 5 కోట్ల డాలర్ల మేర అంతర్జాతీయాభివృద్ధి సంస్థ నుండి ఋణసహాయం లభిస్తుంది. తంబల్ ప్రాంత అభివృద్ధి పథకానికి 6 కోట్ల 20 లక్షల డాలర్ల మరబ్యాంకునుండి ఋణసహాయం లభిస్తుంది

వాటితో 1974 జూన్‌తో పూర్తయ్యే ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు గ్రూపునుండి మనకు అందిన సహాయం మొత్తం 4420 లక్షల డాలర్లకు చేరుతుంది దానిలో ఒక కోటి 20 లక్షల డాలర్లు తప్ప మిగతా మొత్తమంతా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి లభించినదే.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి మొత్తంగా లభించే 5 కోట్ల డాలర్ల సహాయాన్ని టాంబే ఎరువుల ఫ్యాక్టరీ (880 లక్షల డాలర్లు) విసరణకూ; సింగల్ గోరఖ్‌పూర్, ప్యాక్టు (170 లక్షలడాలరు) ఫ్యాక్టరీల నిర్వహణ మెరుగుదలకు ఉపయోగిస్తారు.

రాజస్థాన్ కాలువ పొంగం అభివృద్ధికి కూడా చంబల్ పాజెక్టుతోపాటే 660 లక్షల డాలర్ల మేర అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి ఋణ సహాయం పొందనానికి యత్నాలు జరిగాయి. అయితే, ఈ అర్థికి సంవత్సరం పూర్తయిన తరువాత ఆ సహాయానికి ప్రపంచ బ్యాంకు డైరెక్టరులోర్డు అనుమతి లభించవచ్చని భావిస్తున్నారు.

త్వరలో భుట్టో ఢాకా సందర్శన

ఢాకా, జూన్ 19 (పి.టి.ఐ)

ఈనెల 26వతేదీ తరువాత ఏరోజయినా పాక్ ప్రధాని భుట్టో తొలి సారిగా బంగ్లాదేశ్ సందర్శించవచ్చు.

ఆ పర్యటనపై త్వరలోనే అధికార ప్రకటన వెలువడగలదని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమిల్‌హుసేన్ నేడు చెప్పారు. బంగ్లాదేశ్ నాయకులతో చర్చలకు భుట్టో కొన్ని రోజులపాటు ఇక్కడ ఉండవచ్చని కూడా ఆయన సూచన పాయంగా చెప్పారు.

భుట్టో పర్యటనానంతరం బంగ్లాదేశ్ పాకిస్తాన్‌లమధ్య దౌత్యసంబంధాలు ఏర్పడగలవని భావిస్తున్నారా అని పత్రికలు చేగా చర్చలవల్ల వెంటనే ఆ పరిణామం కనిపిస్తుందని ఆశించడం ఇష్టంలేదు అని ఆయన సమాధానమిచ్చారు

ఇస్లామ్ రాజ్యాలసభకు హాజరయే నిమిత్తం నేడు కౌలాలంపూర్ వెళన్న హుసేన్ ఈనెల 25వతేదీన ఢాకా తిరిగివస్తారు

నిజామాబాద్ ఎన్నికపై మీమాంస శోచనీయం

ఎ. వి. నారాయణరెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 19

నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి విధాన పరిషత్తుకు ఎన్నికైన శ్రీ ఎ.వి. నారాయణరెడ్డి నేడొక ప్రకటన చేసూ ఎన్నికలలో పోటీకి కాంగ్రెస్ పార్టీ నామినేటు చేసిన వ్యక్తి ఓడిపోవడంపై తర్జన భర్జన శోచనీయమన్నారు.

జిల్లా రాజకీయాలను పార్టీ నాయకులు జిల్లా పార్టీ ప్రముఖులతో సంప్రదించకుండా హైదరాబాద్‌లో కూర్చొని నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయడం వల్లనే తనకు విజయం లభించిందని అన్నారు.

తన విజయానికై కృషి చేసిన కార్యకర్తలను ఆయన అభినందించారు.

కాశ్మీర్ అగ్రప్రాంతాలలో ప్రధాని పర్యటన

శ్రీనగర్, జూన్ 19 (పి.టి.ఐ)

కాశ్మీర్‌లోని అగ్రశ్రేణి ప్రాంతాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ నెల 23వ తేదీ నుండి రెండు రోజులు సందర్శిస్తారు

రెండు నెలలలోగా ప్రధాని కాశ్మీర్‌ను సందర్శించనుండటం ఇది మూడవసారి.

షేక్ అబులా కూడా ఈ నెల 23 నుండి లండన్‌ను వారం రోజులు దర్శించనున్నారు

ప్రధాని లండన్ పర్యటనలో కార్గిల్, ద్రాస్, లేహ్‌లకు వెళ్ళుతారు ప్రఖ్యాత బౌద్ధ క్షేత్రమైన హెమిసిగుంపాను వార్షిక ఉత్సవం సందర్భంగా ప్రధాని దర్శించనున్నారు. కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల పర్యటనలో ప్రధానికి ఘనస్వాగతాన్ని ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పశ్చిమ రేవులో కాకిరాయి, ఎరువులు, గోధుమల నిల్వలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విశాఖపట్టణం, జూన్ 19

సరుకు ఎక్కడానికి ఇవ్వే కూలిరేటును పెంచవలసిందిగా కోరుతూ ఆహార కార్పొరేషన్ కార్మికులు పని మందగింపు ఉద్యమాన్ని ప్రారంభించారు. దీనికి తోడు వ్యాగన్లకు కొరత కూడా ఏర్పడం వల్ల రేవులోని ట్రాన్సిట్ షెడ్లన్నీ ఎరువులూ, గోధుమలతో నిండి పోయాయి. రేవులో ప్రస్తుతం రెండు నౌకలనుండి ఎరువులను ఒకనౌకనుండి గోధుమలను దించుతున్నారు.

జపాన్‌కు ఇనుపఖనిజాన్ని తీసుకు వెళ్ళే నౌకలు రాకపోవడంవల్ల విశాఖరేవు వద్ద లేదిలానుండివచ్చిన రెండులక్షల టన్నుల ఖనిజం నిల్వ ఉండిపోయింది గనులవద్ద మరో ఐదులక్షల టన్నుల ఖనిజం పేరుకునిఉంది.

ఖనిజాన్ని తీసుకువెళ్ళడానికిగాను రేవు ఒకనౌక విశాఖపట్నం చేరుకుంటుందని ఎమ్.ఎమ్.టి.సి. ప్రతినిధి ఒకరు తెలియజేసారు.

లైంగికచిత్రాలప్రదర్శన అభియోగంపై విచారణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 19

నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో విద్యుచ్ఛక్తిబోర్డు స్టాల్‌లో కిందటి ఏప్రిల్ నెలలోఒక అర్థరాత్రిపూట లైంగిక చలనచిత్రాలను ప్రదర్శించారన్న అభియోగంపై ఇద్దరు విద్యుచ్ఛక్తిబోర్డు ఉద్యోగులపై విచారణ ప్రారంభమైంది

ఈ ఇద్దరిలోఒకరు డాప్యుటేషన్‌గా పనిచేసున్న చరణ్‌సింగ్, రెండవవ్యక్తి కాపలాదారుగాఉన్న యాదయ్య.

ఇష్యూమృతి 292 (2 సెక్షన్ 8-ద, సినిమాల ప్రదర్శన చట్టంలోని 8 (3) సెక్షన్ కింద వీరిపై కేసులు పెట్టారు.

మానా శిబిరం నుండి శరణార్థుల తరలింపు

రాయ్‌పూర్, జూన్ 19 (పి.టి.ఐ)

దేశవిభజనానంతరం పూర్వపు తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చిన శరణార్థులలో 60 కుటుంబాలను నేడు మానాశిబిరంనుండి తరలించడంతో దండకారణ్య ప్రాంతానికి శరణార్థుల తరలింపు కార్యక్రమం ప్రారంభమైంది.

ఇక్కడికి సమీపంలోని మానా శిబిరం నుండి దండకారణ్య ప్రాంతానికి భారీయెత్తున తరలించే కార్యక్రమాన్ని శరణార్థులు వ్యతిరేకించినందున వారి నాయకులతోటి, ఇతరులతోటి కేంద్ర పునరావాస శాఖ ఉపమంత్రి జి వెంకటస్వామి నిన్న చర్చలు జరిపారు ఆ చర్చల ఫలితంగా ఆ తరలింపు సాధ్యమైంది.

శాశ్వత పాతిపడికపై స్థిరనివాసం కల్పించే వేరే చోటికి మానా శిబిరం నుండి తరలివెళడానికి సుమారు 6వేల మంది శరణార్థులు అంగీకరించారని నేటి ఉదయం పత్రికా విలేకరులతో మాటాడుతూ శ్రీ వెంకటస్వామి ప్రకటించారు

మానా శిబిరం నుండి వెళ్ళే పతికుటుంబానికి ఆదనంగా నెలకు 5 రూపాయలు లభింపచేసామని నిన్న చర్చల అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు అదికాక, సబ్సిడీపై బియ్యం సరఫరా చేసే పద్ధతి కొనసాగిస్తారు

నాలుగు వేల కుటుంబాలతో కూడిన తొలి జట్టును దండకారణ్యంలోని దుల్కాన్ గిరికి తరలించి సిరనివాసం కల్పిస్తారు మరో 4 వేల కుటుంబాలను తాత్కాలికంగా లేదా ప్రాజెక్టులో పనికి పంపుతారు ఆ తరువాత, సిరనివాసానికై వారిని మరో చోటికి తరలిస్తారు

తరలింపు కార్యక్రమాన్ని, ముఖ్యంగా పోలీస్ బందోబస్తుతో సుమారు ఒక వంద కుటుంబాలను తరలించడానికి యత్నించడంతో వారి నాయకులు మానా విద్యార్థి సంఘమూ తీవ్రంగా వ్యతిరేకించడం వల్ల గత కొన్ని రోజులుగా ఉద్రిక్త నెలకొన్నది

చర్చలఫలితంగా, అదనపు సౌకర్యాలు లభించడం పట్ల శరణార్థుల కమిటీ అధ్యక్షుడు సతీశ్ మండల్ హర్షం ప్రకటించాడు.

విజయవాడలో 23న అధిక ధరల పట్ల నిరసనగా ప్రదర్శన

విజయవాడ, జూన్ 19 (పి.టి.ఐ)

ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, బ్లాక్ మార్కెటీర అనుకూల విధానాలను అనుసరిస్తున్నదంటూ నిరసగా ఈ నెల 28 న ప్రదర్శనలు జరపడానికై విజయవాడ యువజన సమాఖ్య నిర్ణయం గైకొన్నది

బియ్యం ఇతర అవసర వస్తువుల ధరల తగ్గింపునకై, కంట్రోలు వస్తువులు ఆహార ధాన్యాల అక్రమ నిల్వలను బహిరంగం చేయడానికై 'ప్రత్యక్ష చర్యకు తలపడాలని ఉమ సభ్యులను ఇతర సోదర సంస్థల సభ్యులను విద్యార్థులను, ప్రజలను కోరుతూ నిన్న ఇక్కడ సమావేశమైన సమాఖ్య కార్యవర్గం ఒక తీర్మానం ఆమోదించినది.

ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుదల

కృష్ణా జిల్లా పరిషత్ ఆందోళన

మచిలీపట్టణం, జూన్ 19 (పి.టి.ఐ)

చిలకలూరిపేటలో జరిగిన కృష్ణాజిల్లా పరిషత్ సమావేశంలో ఎరువుల ధరలు విపరీతంగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశారు

కుయ్యం ధరలు విపరీతంగా పెరిగినందున ప్రతి గ్రామంలోను సొసైటీ దుకాణాలను నెలకొల్పాలని జిల్లా పరిషత్తు ప్రభుత్వాన్ని అభ్యర్థించింది

జిల్లాకలెక్టర్ శ్రీ వేణుగోపాల్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాకు ఇలకు అరు వేల టన్నుల బియ్యం అవసరంకాగా ప్రభుత్వం రెండు వేల టన్నుల బియ్యాన్ని, మాత్రమే పత్యేకిస్తున్నదనీ, సొసైటీ దుకాణాలను మరికొన్నింటిని తెరవడానికి వీలుగా ఎక్కువ బియ్యాన్ని ప్రభుత్వం ప్రత్యేకించేలా తాము ప్రయత్నించగలమని తెలిపారు.

కృష్ణాజిల్లాలోని గ్రామీణ వాడలలో 948 సొసైటీ దుకాణాలను తెరువడమేకాక విజయవాడ మచిలీపట్టణాలలో అదనంగా 78 సొసైటీ దుకాణాలను ఏర్పాటు చేశారు.

రైతులకు కార్డులపైన ఎరువుల పంపిణీకి ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.

సమాఖ్య ప్రతినిధిగావస్తే ఫెర్నాండెజ్‌తో చర్చలు

పోరాటసమన్వయసమితితోమట్టుకు సంప్రతింపులు ప్రసక్తిలేదని రైల్వే ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 19 (పి.టి.ఐ)

గుర్తింపు గల రైల్వే సిబ్బంది సంఘాలతో రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య అఖిల భారత రైల్వేసిబ్బంది సమాఖ్యలతో చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని రైల్వేమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి నేడిక్కడ చెప్పారు

రైల్వే మంత్రిత్వశాఖతో మరో రెండు వారాలలో చర్చలు పునః ప్రారం

పంచాంగం

గురువారం, జూన్ 20

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ అమావాస్య, ఉదయం గం. 10–26 నిం॥ల వరకు. తదుపరి ఆషాఢశుక్ల పాడ్యమి మృగశిరమధ్యాహ్నం గం॥ 1–08నిం॥ల వరకు, తర్వాత ఆర్ద్ర, వర్జ్యం రాత్రి గం. 8–38నిం॥ల నుండి గం॥ 10–04 నిం॥ల వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము.

ఉదయం ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, క్రిడారంగ సంబంధ విషయములకూ, శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయములు గృహములు భూములుకొనుగోలుచేయుకూ బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపార రంగం:– వెండి బంగారములు, స్థాకులు షేర్ ధరల గట్టిగను నూనెలు, నూనెగింజలు, పత్తి జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

గురువారం, జూన్ 20

మాయాబజార్ విలువల్ ముచ్చటగా మూడువార్తలు ఒకే రోజున

దినపత్రికలలో వెలువడ్డాయి. అక్రమనిల్వల్నీ, బ్లాక్ మార్కెట్‌నూ, అరికట్టి అలాంటి వాటికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించడానికి వీలుగా అత్యవసర వస్తువుల చట్టాన్ని సవరించాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. మన రాష్ట్రంలో ఆహార వస్తువుల కల్తీ నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్ ఏర్పాటు చేయదలచుకున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. హోటళ్లు, రెస్టారెంట్లూ వాటి సంఘాల అఖిల భారత సమాఖ్య మరొక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. హోటళ్లు కొనుగోలుచేసే ఆహార పదార్థాల నాణ్యాన్ని ముందుగా లేబొరేటరీలలో పరీక్షించి ఆ తర్వాతవినియోగిస్తారట. ఇవన్నీ చూస్తుంటే ఒక్క సారిగాదేశానికినవ చైతన్యం, జాగరూకతవచ్చాయా అనిపిస్తున్నది. కేంద్రం ఇక మీదట సంఘ వ్యతిరేక వర్తకుల మీద కఠిన చర్యలు తీసుకుంటుంది. సందేహంలేదు. హోటళ్లు స్వచ్ఛమైన పుష్టికరమైన తిండి బండారాల్ని అందిస్తాయి. మన రాష్ట్రంలో ఆహార పదార్థాల కల్తీని ప్రభుత్వం వారు అరికడతారు. నిస్తేజనిస్సార వార్తలతో పత్రికలు నిండిపోతున్న నేటి తరుణంలో సామాన్యుని ప్రాణానికి హాయిగొలిపే మూడువార్తలు వెలువడ్డాయి.

హోటళ్ల వ్యవహారాన్ని ముందు తీసుకుందాం; అఖిల భారత సమాఖ్యలో దేశంలోని 700 హోటళ్లకు మాత్రమే సభ్యత్వం ఉన్నదట. పెద్ద పెద్ద విలాస హోటళ్లకు మాత్రమే సభ్యత్వపు అర్హత ఉన్నది. అనగా అవి కేవలం ధనికవర్గాలకు మాత్రమే సేవచేస్తాయి సాదారకం మనుష్యులు అలాంటి హోటళ్లకు వెళ్ళలేరు. ఐనా ఫరవాలేదు. ముందు మహా శ్రీమంతుల సంగతి చూడాలి. వాళ్లు బాగుంటేనే దేశానికి సౌభాగ్యం చేకూరుతుంది. అందువల్ల వాళ్ళకు ముందుగా కల్తీలేని పుష్టికరమైన ఆహారాన్ని అందించాలి. దేశంలో కోట్లాది సామాన్యులకు ఉపకరించే లక్షలాది హోటళ్ళు మురికిగా ఉన్నా అక్కడ దొరికేది కల్తీ ఆహారమైనా ఫరవాలేదు. వాటన్నిటినీ తనఖీచేసి సామాన్యులకు తోడ్పడగలిగే యంత్రాంగమూ సంకల్పమూ పాలకులకు లేవు. సర్వసంఘ సోషలిజాన్ని నెలకొల్పుతున్న పాలకులు ముందుగా ధనికవర్గాల అవసరాల్ని తీర్చాలి.

అక్రమనిల్వలూ, బ్లాక్‌మార్కెటింగ్, రెండూ ఇవాళ దేశవ్యాప్తంగా జోరుగా సాగుతున్నాయి. వాటిని నేరాలుగా ఎవరూ పరిగణించటంలేదు. సాంఘిక జీవనంలో అవి ఒక భాగంగా స్థిరపడ్డాయి. ధనవంతులైన మర్యాదస్తులు చేసే పనులు నేరాలు ఎలా అవుతాయి? ఇవాళ్ల ఆకస్మాత్తుగా కేంద్రం మేల్కొని వాటిని అరికట్టాలని భావిస్తున్నది. చట్టాన్ని సవరించాలని ఎట్టకేలకు నిర్ణయం తీసుకుంది. ఇల్లలుకగానే పండుగకాదు. నిర్ణయం అమలు జరిగి చట్టరూపం ధరించేసరికి చాలా కాలంపడుతుంది. చట్టాన్ని కఠినతరం చేసినా మర్యాదస్తులైన అక్రమనిల్వదార్లూ, బాక్ మార్కెట్ వర్తకులూ, కంగారు పడనక్కరలేదు. ఇలాంటి ప్రకటనలు కేవలం ప్రజలను జోకొట్టడానికి మాత్రమే ప్రభుత్వం చేస్తూఉంటుంది. కేంద్రానికి నిజంగా దృఢసంకల్పం ఉండి సంఘవ్యతిరేక చర్యల్ని అరికట్టాలనుకుంటే ఇప్పుడున్న చట్టాలూ, శాసనాలూ చాలు. చట్టాలు ఎన్నిటిని ఆమోదించినా వాటిని అమలు జరుపవలసింది మానవమాత్రులేకదా? ఏచట్టమూ దానంతటదే అవినీతిని అరికట్టలేదు. వాటిని అమలు జరుపవలసిన యంత్రాంగం అవినీతి భూయిష్ఠమైంది. అక్రమ నిల్వలకూ, బ్లాక్‌మార్కెటింగ్‌కూ పాల్పడుతున్న సంపన్నవర్తక వాణిజ్యవర్గాలవారే పాలకులకూ ప్రభుత్వ యంత్రాంగానికి పియ బాంధవులు. ఉభయుల ఆర్థికావసరాలనుతీర్చేది వాణిజ్యరంగమే కదా? అదికూడా ఇవాళ్ల ప్రభుత్వంలో ఒక భాగం. అంచేత వర్తకవర్గాలవారు ధీమాగా ఉండవచ్చు.

ఆహార పదార్థాల కల్తీనిరోధానికి ప్రత్యేకంగా ఒక డైరెక్టొరేట్ ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఐతే దోషుల్ని పట్టుకొని శిక్షించడానికి ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలు సరిపోవన్నారు. వాటిలో లోపాలున్నాయట. అంచేత ఆహారకల్తీ చట్టాన్ని సవరించాలని కేంద్రానికి సూచించారు. ఎటు తిరిగి బాధ్యత కేంద్రంమీద పడింది. ఇలాంటి స్వల్ప విషయాల్ని ఆలోచించడానికి కేంద్రానికి తీరికలేదు. ఆహారకల్తీ అనేది రాజకీయ సమస్య కాదు. పాలకవర్గాల స్వప్రయోజనాలకు అది భంగకరంకాదు. అందువల్ల లోపభూయిష్ఠమైన చట్టంతోనే కేంద్రం ఇంతవరకు కాలక్షేపం చేస్తున్నది. కేంద్రానికి చట్టాలను మార్చే ధైర్యంలేకకాదు. అవసరంలేదు కనుక మానేసింది. కల్తీ ఆహారంవల్ల కోట్లాదిప్రజల ఆరోగ్యం క్షీణిస్తే పాలకుల స్వప్రయోజనాలకువచ్చే ప్రమాదం ఏదీలేదు తమకు అవసరమైనదని తోచినప్పుడు పాలకులు ఏకంగా రాజ్యాంగాన్నే మార్చగలరు; అలా ఇప్పటికి 88సార్లు మార్చారు.

అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటు, ఆహారపదార్థాలకల్తీ సమస్య ఏదైనా కావచ్చును. అలాంటి వాటన్నింటి మూలవేళ్లు ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరమైన అవినీతిలో ఉన్నాయి. దేశం ఇవాళ్ళ ప్రచండమైన అవినీతిపరుల కబంధ హస్తాలలో ఇరుక్కుంది. వాటిని అదుపులో పెట్టగలిగేశక్తి, ఆసక్తి రెండూ మన పాలకులకు లేవు. అందువల్లనే సహస్రాధిక సమస్యలు నేడు సమాజాన్ని పీడిస్తున్నాయి. పాలకుల పరోక్షమైన ఆశీస్సులు లేనిదే ఇవాళ్ళ దేశవ్యాప్తంగా మాయాబజారు విజృంభించదు. ప్రజలకు నేడు ఎటు చూసినా కల్తీ ఆహారం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ ఇత్యాది సంరంభాలతో కూడిన మాయాబజారు ఎదురవుతున్నది. వాటిపట్ల గట్టిగానిరసన తెలిపి ప్రతిఘటించే శక్తికూడా ప్రజలకు అడుగంటింది; నిరాశా నిస్పృహలతో కాలక్షేపం చేస్తున్నారు. వాళ్లను అదే స్థితిలో కలకాలం ఉంచడానికి పాలకులు ఎప్పటికప్పుడు పసందైన వాగ్దానాలుచేస్తూ ఉంటారు. వాటిని నెరవేర్చే సంకల్పం పాలకులకు లేదు. బుద్ధిపూర్వకంగా దేశాన్ని అయోమయంవేపు అహరహమూ తరలిస్తున్నారు. పరిస్థితులు ఇప్పట్లో మారే సూచనలు కానరావు.

అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాటం

వామపక్ష, ప్రజాస్వామిక పక్షాలకు రాజశేఖరరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19

మితవాద పంథావైపు మొగ్గుతున్న ప్రస్తుత ప్రభుత్వ విధానాలను భారత వామపక్ష ప్రజాస్వామిక శక్తులనన్నింటినీ సంఘటితపరచడం వామపక్ష పార్టీల కర్తవ్యమని ఆయన చెప్పారు.

సోసైటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ప్రభాకరరావు ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దానికి నిదర్శనమనీ ఆయన చెప్పారు.

మితవాద పంథావైపుమొగ్గే ప్రస్తుత ధోరణిని అరికట్టడానికి ఉద్యమమునిర్మించి వామపక్ష ప్రజాస్వామిక శక్తులనన్నింటినీ సంఘటితపరచడం వామపక్ష పార్టీల కర్తవ్యమని ఆయన చెప్పారు.

సోసైటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ప్రభాకరరావు ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి, నియంతృత్వానికి మార్గం సుగమంచేయడానికి మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు దీర్ఘకాలపు ప్రారంభించాయని, దానికి వ్యతిరేకంగా అన్ని వామపక్ష, ప్రజాస్వామిక పార్టీలు, కాంగ్రెస్‌లోని ప్రగతిశీలురూకలిసి సంఘటిత పోరాటం జరపాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

ఆర్థిక రంగంలో గుప్తవ్యాపారులకు రాయితీలు కల్పించాలనీ ఆర్థికరంగంలో వచ్చిన ఆ మార్పు రాజకీయ రంగంలో కూడా వచ్చినదనీ, ఇటీవల సమ్మె సందర్భంలో రైల్వేకార్మికులపై దమనకాండే

"ఖైదీ బాబాయి" 125వ దినోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19

బాలాజీ చిత్రవారి "ఖైదీ బాబాయి" 125వ దినోత్సవం నేడు నగరంలోని వెంకటేశ్ థియేటర్‌లో జరిగింది.

సభకు "ధుమ్మన్" చిత్ర నిర్మాత శ్రీ పేమ్‌జీ అధ్యక్షత వహించారు తమ పసంగంలో శ్రీ పేమ్‌జీ ఒక ఆలోచనగల కథావస్తువు తీసుకుని హిందీలో తాను "దుమ్మన్" చిత్రం నిర్మించామని అది బాగా ఆదరణ పొందింది. దాన్ని "ఖైదీ బాబాయి"గా తెలుగులో నిర్మిస్తే తెలుగు ప్రేక్షకులకుకూడా అది నచ్చడం తమకు ఆనందంగా ఉన్నదని అన్నారు. న్యాయశాస్త్రంలో రావలసిన సంస్కరణల గురించి సూచనచేయడం ఈకథ ఉద్దేశమని ఆయన అన్నారు

డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ ఈచిత్ర విజయానికి ముఖ్య కారకుడు శ్రీ టి కృష్ణ అని అన్నారు.

నిర్మాతలలో ఒకరైన శ్రీ టి. బాబుల్ జత్ చిత్ర నిర్మాణంలో నటినటులు, పంపిణీదారులు తమతో ఎంతో సహకరించారని చెప్పారు

దర్శకుడు శ్రీ టి. కృష్ణ నటుడవుదామని మద్రాసు వెళ్ళి కిర్తిశేషులైన హెచ్. ఎం. రెడ్డి దగ్గర చేరి అన్నిశాఖలలో అనుభవాన్ని గడించిన విషయాన్ని పేర్కొని చిత్రనిర్మాణ రంగంలో తాము పైకి రావడానికి తోడ్పడిన ఆదుర్తిసుబ్బారావు పద్మలను పేర్కొని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

తర్వాత లక్ష్మీ ఫిలిమ్స్ పక్షాన శ్రీ బి. శివరామకృష్ణయ్య ప్రేమ్‌జీకి, శ్రీమతి శారదకు సన్మాన పత్రాలను సమర్పించారు. "ఖైదీబాబాయి"యూనిట్‌కుకూడా సన్మాన పత్రాలు సమర్పించారు

తర్వాత శ్రీమతి శారద చిత్ర నిర్మాతల పక్షాన యూనిట్ సభ్యులకు పంపిణీదార్లకు థియేటర్ యజమానులకు బహుమతులు అందజేశారు. దర్శకుడు కృష్ణ నిర్మాతలకు ఒక ప్రత్యేక బహుమతినికూడా అందజేశారు.

ఈ చిత్రం హైదరాబాద్, వెంకటేశ్, విజయవాడ దుర్గా మహల్ థియేటర్‌లలో 125 రోజులుగా ఆడుతున్నది వరంగల్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నంలలో మరి నాలుగు థియేటర్లలో నూరు రోజులు ఆడింది.

తర్వాత శోభన్‌బాబు, గుమ్మడి, జగయ్య పద్మనాభం, రామకృష్ణ, శారద, రమాప్రభ, నిర్మల సముచితరీతిన మాట్లాడారు. చిత్రంలో నాయిక పాత్ర దరించిన వాణిశ్రీ సంగీత దర్శకుడు కె. వి. మహాదేవన్, సహాయకుడు పుహళేంది, ఛాయాగ్రాహకుడు టి. ఎం. సుందరబాబు, సంభాషణల రచయిత బొల్లిముంత శివరామకృష్ణ కూడా సభకు హాజరై నారు.

నిర్వాహకుల తరఫున శ్రీ బి. ఐ. వి. కాండిల్య అతిథులను ఆహ్వానించారు. వెంకటేశ్ యాజమాన్యానికి చెందిన శ్రీ రాజు కృతజ్ఞత లర్పించారు.

ప్రాచ్య కళాశాలల సాయిపెంచే ప్రతిపాదన

నిబంధనలు రూపొందించడానికి కమిటీ ఏర్పాటు

విశాఖపట్టణం జూన్ 19

విద్యాసంస్థలలో ప్రవేశానికి రిజర్వేషన్లకుగాను ఆరుఅంశాల పథకాన్ని అనుసరించి సానిక అభ్యర్థులకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వుకై ఈ నెలాఖరులోగా వేచి చూడటానికి రాష్ట్రలోని మూడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు నిర్ణయించారు ఈ నెలాఖరులోగా రాష్ట్రపతి ఉత్తర్వు జారీ కాకపోతే క్రితంసంవత్సరం వలెనే ఈ ఏడుకూడా మూడు విశ్వవిద్యాలయాలో అడ్మిషన్లు రిజర్వేషన్లను కొనసాగినారు. వైస్‌ఛాన్సలర్ల సమావేశానికి డాక్టర్ ఎల్. బుల్యయ్య (ఆంధ్ర) డాక్టర్ డి. జగన్నాథ రెడ్డి (శ్రీ వెంకటేశ్వర) శ్రీ ఎస్ నరోత్తమరెడ్డి (ఉస్మానియా) పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ శ్రీ వి.రామచంద్రన్ మూడు విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లు హాజరయినారు. సాయంకళాశాలల కోర్సులలో రదివే అభ్యర్థులకు ఫీజు కన్సెషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈ సమావేశం కోరినది. ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో కరస్పాండెన్స్ కోర్సులు ఉన్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం కరస్పాండెన్స్ కోర్సులను ప్రవేశ పెట్టదలస్తున్నది. ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం ఇంటి అద్దెఅలవెన్సులలో చేసే హెచ్చింపులు విశ్వవిద్యాలయాల సిబ్బందికి కూడా వర్తించాలని ఆ విధంగా పెరిగే అదనపు భారానికి తగ్గట్టు గ్రాంటును కూడా పెంచాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఆనుబంధ కళాశాలల స్థాయికి ప్రాచ్యభాషా కళాశాల స్థాయిని పెంచడానికై నియమ నిబంధనలను రూపొందించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీనరోత్తమ రెడ్డి అధ్యక్షతన ఒక కమిటీని ఈ సమావేశం ఏర్పాటు చేసింది ఇంటర్‌మీడియట్ కోర్సులలో భాషాశాస్త్రాన్ని కోర్సుగా ప్రవేశ పెట్టడానికి ఈ సమావేశం సముఖత్వాన్ని తెలియజేసింది.

కంటోన్మెంటు ప్రాంత అభివృద్ధికి నిధులు

మడ్‌ఫోర్టు సమావేశం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూన్ 19

జంటనగరాల అభివృద్ధికోసమై కేటాయించిన కోటి రూపాయలలో నాలుగవ వంతు ధనాన్ని సికిందరాబాద్ కంటోన్మెంటుప్రాంతం అభివృద్ధికై ఖరుచుపెట్టాలని మడ్‌ఫోర్టులోజరిగినఒక సమావేశంలో ప్రభుత్వాన్ని అర్థించారు. ఆదుసూత్రాలపథకంక్రింద కంటోన్మెంటుప్రాంతానికినిధులు మంజూరుచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కంటోన్మెంటు ప్రాంత ప్రజలను కోరుతూ సమావేశంలో తీర్మానం ఆమోదించారు.

శ్రీ ఎం.ఆర్. వేలు అధ్యక్షతవహించారు. న్యాయవాది శ్రీ జి ఎం అంజయ్య శ్రీ ఎ దాన్ తదితరులు పసంగించారు

మడ్‌ఫోర్టు ప్రాంతంలోని పేదలకు నివేశనస్థలాలు, ఇతర సదుపాయాలకల్పనకు కృషిచేయడానికై మడ్‌ఫోర్టుసంక్షేమ సంఘం పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసారు.

ఈక్రిందివారిని సంఘ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు

శ్రీ యు తు లు ఎం వి విశ్వనాథం (అధ్యక్షుడు) ఎడి లా జ రన్, ఎన్ సుబ్బారావు (ఉపాధ్యక్షులు) ఎస్ గోపాల్ (ప్రధానకార్యదర్శి) జి పాండు (సంయుక్త కార్యదర్శి) పి ఎస్ మాణిక్యం (కోశాధికారి) జి.ఎం. అంజయ్య (సలహాదారు)

విద్యానగర్‌లో సాయి పైమరీస్కూలు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19

విద్యానగర్‌లోని రామనగర్‌గుండు సమీపంలో బాలంకు కమతిమణ బాధ్యతాయుత పవర్తన అలవరచేసే ఉద్దేశ్యంతో "సాయిగేన్ ప్రైమరీస్కూలు"ను ఇటీవల ప్రారంభించారు క్రింద కె.జి తరగతి నుండి నాలుగవ తరగతిఉండే ఈ ప్రైవేటు ప్రాథమికపాఠశాలలో పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా విద్యాబోధనకు ఏర్పాటు చేశామని ప్రిన్సిపాల్ శ్రీమతి లలితాజయంతి చెప్పారు.

సైదాబాద్ ప్రాంతంలో మురుగు కాల్వల స్థితి

డ్రైనేజి విభాగం వారిపై చర్యకు అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 19 (ఎ.ఎన్ ఎస్)

సైదాబాద్ ప్రాంతం పౌర సంఘం ఆధ్వర్యంలో మొన్న జరిగిన బహిరంగ సభలో మునిసిపల్ కార్పొరేషన్ డ్రైనేజి విభాగం వారు వారి విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని విధి నిర్వహణలో లోపంవల్ల సైదాబాద్ ప్రాంతంలో మురుగు కాలవలు నిండిపోయి రోడ్లపై మురుగు నీరు పవహిస్తున్నదని విమర్శించారు

సంఘ అధ్యక్షులు డాక్టర్ కె. వి రెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. దీనిలో స్టేట్ బ్యాంక్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ సుబ్రహ్మణ్యంనగర్ కాలనీ తదితర బస్తీల ప్రతినిధులు పాల్గొన్నారు

డ్రైనేజి నీరు ఆరు బయట పవహిస్తున్నందున వివిధ రకాల అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని ఈ సభలో ఆందోళన వ్యక్తం చేసారు.

ఆరోగ్య శాఖ మంత్రి ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ ఈ ప్రాంతాన్ని దర్శించి డ్రైనేజి విభాగంవారు సక్రమం పనిచేసేలా చర్యలు తీసుకొనాలని సభ కోరినది.

రశాభవన్‌లో చిత్రాల ప్రదర్శన నేడు ప్రారంభం

హైదరాబాద్, జూన్ 19

సుప్రసిద్ధ చిత్రకారుడు మహమ్మద్ యాసిన్ కళాఖండాల ప్రదర్శన కళాభవన్‌లో రేపు ప్రారంభమై 26వ తేదీ వరకు కొనసాగుతుంది

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి రేపు సాయంత్రం 6 గంటలకు ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ యాసిన్ హైదరాబాద్ లలిత కళల కళాశాల పట్టభద్రులు. ఆయన ప్రస్తుతం ఢిల్లీలోని లలిత కళల కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.

భాషా నిలయంలో కవి సమ్మేళనం

హైదరాబాద్, జూన్ 19

శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో మంగళవారంనాడు శ్రీ బోయి భీమన్న అధ్యక్షతనకవిసమ్మేళనంజరిగింది. తొలుత గంధాలయకార్యదర్శి శ్రీ నరసింహారావుగారు సదస్యులకు స్వాగతంపలికారు.

ఎల్. మాల కొండయ్య, బోయి భీమన్న లసూన, ఎల్. కాంతారావు, జె. బాపురెడ్డి, వద్దు సూదనరావు, కొత్వాల్, భాగ్య ఇషాక్, చెన్నకేశవులు, ఎమ్. సుధాకర్, శివారెడ్డి, సుభాషిణం ద, బాలరాజు, కావ్య సుధ, సూర్యనారాయణ, ముకుందరామిరెడ్డి, జ్యోతిర్మయి, ఎ. లక్ష్మీరమణ, శారదాఅశోకవర్ధన్ ఈ కవిసమ్మేళనంలో కావ్యగానం చేశారు.



లార్డ్స్‌లో ఇంగ్లాండ్-ఇండియా మధ్య టెస్ట్ నేడు ప్రారంభం

లండన్, జూన్ 19 (పి.టి.ఐ)

ఇంగ్లాండ్‌లో పర్యటిస్తున్న భారత జట్టుకు, ఇంగ్లాండుకుమధ్య రేపు లార్డ్స్‌లో రెండవ క్రికెట్ టెస్ట్ పారంభమవుతుంది.

ఇండియా జట్టుకు అజిత్ వాడేకర్ నాయకత్వం వహిస్తున్నారు

లార్డ్స్‌లోఇండియాబౌలర్లకువాతావరణం అనుకూలంగా ఉండవచ్చునని భావిస్తున్నారు

ఇండియా జట్టు తమసామర్థ్యాన్నిరుజువు చేసుకుని లార్డ్స్ టెస్ట్‌లో గెలుపొందితే, వచ్చే నెలారంభంలో ఎడ్‌బాస్టన్‌లో జరిగే మూడవ టెస్టులో భారత జట్టు పర్యటన జయాపజయాలను తేల్చగలుతుంది.

ఇంగ్లాండ్‌లో పత్రికలకు క్రీడావిషయాలను గురించి వాసేవారుమట్టుకు లార్డ్స్‌లో కూడా ఇంగ్లాండ్ జట్టు గెలవవచ్చుననే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఐతే ఇండియా జట్టులోని చందశేఖర్ విజృంభిస్తే ఇంగ్లాండ్ జట్టు దెబ్బతినవచ్చుననే భయాన్నికూడా పీరు వ్యక్తపరుస్తున్నారు.

నిజామ్ గోల్డుకప్

ఆర్. ఎ. సి. జట్టు ఫైనల్స్ ప్రవేశం

హైదరాబాద్, జూన్ 19 (పి.టి.ఐ.)

నిజామ్‌గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ పోటీలో బికనీరకు చెందిన రాజస్థాన్ ఆర్మ్‌డ్‌కాన్‌స్టాబ్యులరీ (ఆర్.ఎ.సి)జట్టు నేడు ఫైనల్స్ ప్రవేశించింది.

జలంధర్‌నుండి వచ్చినబార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బి. ఎస్. ఎఫ్) జట్టుకు ఆర్. ఎ. ఎఫ్ జట్టుకు మధ్య నేడు మళ్ళీ జరిగిన ఆటలో జలంధర్ జట్టు రెండే గోల్సు కొట్టగా' బికనీర్ జట్టు మూడు గోల్సు కొట్టి ఆధిక్యతను నిరూపించుకున్నది

21వ తేదీన జరిగే ఫైనల్స్ పోటీలో ఆర్. ఎ. సి జట్టు గోవాకుచెందిన దెంపో స్పోర్ట్స్‌క్లబ్‌జట్టుతో ఆడవలసి ఉంటుంది.

వేతనవిధానాల పరిశీలనకై ప్రత్యేక విభాగం పథకం

న్యూఢిల్లీ, జూన్ 19 (పి. టి. ఐ.)

కార్మికమంత్రిత్వశాఖలో ఏర్పాటుచేసిన వేతనాల పరిశీలన విభాగం వేతన విధానానికి సంబంధించిన అన్ని ప్రధానాంశాలను పరిశీలించడానికి ఒక కార్యక్రమాన్ని సిద్ధం చేసింది.

పానింగ్ కమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ ఎస్.డి కవర్తి నాయకత్వంలోఏర్పాటయిన వేతన విధాన కమిటీ సిఫారసును అనుసరించి ఈ విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

జాతీయ వేతన విధానానికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించడంతో పాటు ఈ విభాగం ప్రభుత్వరంగ సంస్థలలో ఇటీవల జరిగిన వేతనాల పెచ్చింపును సమీక్షిస్తుంది. బ్యాంకులు, రైల్వేలు రేవులు, విద్యుచ్ఛక్తి, ఉక్కు, జనుము, దమురు పరిశ్రమల వేతనాలకు సంబంధించిన నివేదికలను తయారుచేస్తుంది. కరువు భత్యం, ఓవర్‌టైమ్, ఉత్పత్తి ఒప్పందాలను ఇది సమీక్షిస్తుంది.

ప్రభుత్వరంగ సంస్థలలోని వేతన వ్యవస్థకు సంబంధించిన సమాచారం వివిధ సిబ్బంది వేతనపు స్కేళ్లు కరువు భత్యం పాతిపదిక, జీవన వ్యయసూచికలంకెవేసే పద్ధతి బోనసును ఉత్పత్తితో ముడిపెట్టడం, ఉత్పత్తి ప్రోత్సాహక అలవెన్సులు పాదాన్య కమాలు మొదలగు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇది సేకరిస్తుంది.

నల్లపాడు సమితిలో త్వరలో పశువైద్యశాల

గుంటూరు జూన్ 19

నల్లపాడు సమితిలోని 42 వేల పశువుల కోసం త్వరలో పశువుల ఆస్పత్రిని ఏర్పరచబోతున్నట్టు పెరికచర్లలో నేడు సమితి అధ్యక్షులు ఎస్. కోటేశ్వరరావు తెలిపారు. పెరికచర్లపక పశువుల పారుడు వ్యాధి నిర్మూలనకై ఏర్పరచిన చెక్‌పోస్టుకుఆయన పారంభోత్సవం చేశారు చెక్‌పోస్టువద్ద షెడ్ నిర్మాణానికై వెయ్యి రూపాయలు ఇవ్వడానికి ఆయన వాగ్దానం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశుసంవర్ధక శాఖ ప్రత్యేకాధికారి డి. సీతారామమూర్తి గత సంవత్సరం పశువులకు పారుడు వ్యాధి నిర్మూలనకై పది లక్షల ఏబది వేల టీకాలు ఇచ్చినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇట్టి చెక్ పోస్టులను ఇరవై నెలకొల్పారు. ఇది అంటు వ్యాధి అని బయటి నుండి రాష్ట్ర లోకి ఈవ్యాధి వ్యాప్తికాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. కృష్ణా గోదావరి గుంటూరు జిల్లాలనుండి ఈసంవత్సరం నల్లనుఆవులకు వెళ్ళె 80 వేల పశువులకు టీకాలు ఇవ్వడానికి ఏర్పాట్లు జరిగాయని ఆయన వివరించారు.

హైకోర్టు రిజిస్ట్రార్‌గా కె. శ్రీకృష్ణ నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19

జిలా సెషన్స్ జడ్జి శ్రీ కె. శ్రీకృష్ణ హైకోర్టు రిజిస్ట్రార్‌గా నియమితులైనారు. ఆయన ఆ పదవిలో ఒక సంవత్సరం కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన తెలియజేసింది.

ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్‌గా ఉన్న శ్రీ కె వెంకటేశ్వరరావు సేల్స్‌టాక్స్ అపిలేట్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా నియమితులైనారు.

విఠల్ ట్రాఫీ పోటీలలో ఎ. ఓ. సి. ఓటమి

మద్రాస్ జూన్ 19 (పి. టి. ఐ)

విఠల్ ట్రాఫీ ఫుట్‌బాల్ పోటీలో నేటి సాయంత్రం ఇండి గల్‌కోచ్ ఫ్యాక్టరీ జట్టు సికిం దాబాద్‌కు చెందిన ఆర్మీ ఆర్డినెన్స్ కోర్ (ఎ. ఓ. సి.) జట్టుని ఓడించారు.

ఈ రెండు జట్ల మధ్య ఇంతకు ముందు జరిగిన రెండు ఆటలు 'డ్రా' కావడం వల్ల నేడు మూడవ సారి పోటీ జరిగింది.

సికిం దాబాద్ జట్టు ఒకగోలు మాత్రమే చేసారు ఇండిగల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు రెండు గోల్స్ కొట్టారు.

ట్రాఫీ కోసం పోటీలో మిగిలిన ఎనిమిది జట్లలోనూ ఇండిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు ఒకటైనది.

రేపు, ఎల్లుండి ఆటలు జరగవు.

తెలంగాణ శాసన సభ్యులకు హెచ్చరిక

యువజనసమితి బహిరంగ లేఖ

హైదరాబాద్, జూన్ 19

రాష్ట్రంలో ఇటీవల వచ్చిన రాజకీయ పరిణామాలు తెలంగాణ ప్రజల్ని మూడవ తరగతి పౌరులస్థితికి దిగ జార్చినాయని ఏరక్షణలులేని తెలంగాణా ప్రజల భవితవ్యం అధికసంఖ్యాకులుగా ఉన్న ఆంధ్ర సోదరుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి ఉందని వారి ఉదేశాలే గనుక మంచివైతే తెలంగాణ ప్రజలరక్షణలను అంతమొందించాలని ఆందోళన చేసేవారుకారని తెలంగాణ యువజనసమితి తెలంగాణ శాసన సభ్యులందరికీ వ్రాసిన ఒక బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

ఆరు సూత్రాల పథకం ఆమోదంతో తెలంగాణ ప్రాంతం దోపిడికి నిలయమైపోయిందని కేంద్రనాయకుల ఒత్తిడి వల్ల ఆరు సూత్రాల పథకాన్ని అర్థమనస్కంగా ఆమోదించిన తెలంగాణా శాసన సభ్యులు ఇకనైనా కళ్ళుతెరచి వచ్చేసమావేశంలో తమను ఎన్నుకున్న తెలంగాణ ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి పూనుకోవాలని సమితి విజ్ఞప్తిచేసింది.

తెలంగాణ శాసన సభ్యులు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే గుజరాత్, బీ

అణుశక్తి నిర్మాణాత్మక వినియోగంపై గోష్ఠి

నల్లగొండ, జూన్ 19

నిర్మాణాత్మకమైన శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తి వినియోగం గురించి ఈ నెల 15 వ తేదీన నకిరేకల్‌లో చర్చాగోష్ఠి జరిగింది. నల్లగొండ ఆఫీసర్ల క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జియాఉల్ హక్ అధ్యక్షత వహించారు

కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖకే చెందిన ప్రచారాధికారి శ్రీ ఆర్.ఆర్.రావు చర్చను ప్రారంభిస్తూ నిర్మాణాత్మకమైన పనులకే అణుశక్తిని వినియోగించాలన్న మనదేశం నిర్ణయాన్ని వివరించారు.

నీటిపారుదల, పారిశ్రామిక జలాశయాలకై డాములు నిర్మించడంలోనూ విద్యుచ్ఛక్తి ఉత్పాదనలోనూ అణుశక్తిని తను గురించి నాగార్జున ప్రభుత్వ కళాశాల కెమిస్ట్రీ విభాగం అధిపతి శ్రీ ఎస్. పాండురంగారావు వివరించారు.

చిన్న రైతుల అభివృద్ధి సంస్థ సహాయ అధికారి శ్రీ ఎం. ఆర్. ఇ. ఖాన్ వ్యవసాయ రంగంలో అణుశక్తి వినియోగం గురించి చెబుతూ అధిక దిగుబడి ఇచ్చే ఐ. ఆర్. 8 వరి వంగడాలు, అరుణ అముదం వంగడాలు రేడియో ధార్మికకిరణాల ప్రసారంద్వారానే తొలిసారిగా తయారు చేసారని చెప్పారు. నదులను మళ్ళించి ఎడారులను సస్యశ్యామలం చేయడానికికూడా అణుశక్తి ఉపయోగపడుతుందని చెప్పారు.

నాగార్జున కాలేజి ఆర్థికశాస్త్ర అధ్యాపకులు శ్రీ కె. చక్రధరరావు ప్రసంగిస్తూ మన దేశంలో వివిధ రంగాలలో కొరతగా ఉన్న ఉత్పత్తిని శీఘ్రగతిన పెంచడానికి అణుశక్తి ఉపయోగపడుతుందని అన్నారు

ఆఫీసర్ల క్లబ్ కార్యదర్శి శ్రీ కె నరసింహమూర్తి వందన సమర్పణతో గోష్ఠి ముగిసింది,

హనుమకొండ రైతు ఫోరమ్ సమావేశం

హనుమకొండ, జూన్ 19

హనుమకొండ ఫార్మర్స్‌ఫోరం ద్వితీయ వార్షిక మహాసభ ఆదివారంనాడు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ అచ్యుత రామరాజు అధ్యక్షతన జరిగినది ఈ సభలో హనుమకొండ వ్యవసాయ దారులు షావాలెన్ పాతాష్ ఎరువుల కండీనీల పతినిధులు, అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ ఫోరం స్థాపించుటలో గణనీయమైన కృషిచేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ నిపుణులు శ్రీ వెంకటేశ్వరరావు సేవను వక్తలు కొనియాడినారు. వరంగల్లు పరిశోధనా కేంద్రం ప్రధానాధికారి డాక్టర్ కె. రామసుబ్బయ్య రైతులకు సాంకేతిక సలహాలు ఇచ్చారు శ్రీ రామరాజు తమ అధ్యక్షోపన్యాసములో అధిక దిగుబడులనిచ్చు వంట రకముల సేద్యములో ఉన్న సాధక బాధకములు వివరించారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టరు శ్రీ రామరుద్రము శ్రీ వెంకటేశ్వరరావు కూడా ప్రసంగించారు ఫోరమ్ కోశాధికారి శ్రీ చేరాలు వందన సమర్పణ చేసారు.

పెద్దపల్లిస్టేట్ బ్యాంక్‌కు నూతన భవనం

పెద్దపల్లి, జూన్ 19

